www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 145 | శుక్రవారం | 11 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ కలయిక



3

## నా బ్రాండే యంగ్ ఇండియా




ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో పనిచేసిన ప్రతీ ముఖ్యమంత్రికి ప్రత్యేకమైన ఒక బ్రాండ్ ఉందని అలాగే తాను "యంగ్ ఇండియా" అనే బ్రాండ్‌ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.

- భారతదేశంలోని యువత ప్రపంచ స్థాయిలో సగర్వంగా నిలబడాలనేదే తన లక్ష్యము
- యంగ్ ఇండియా పోలీస్ స్కూ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

తొలిఅడుగు, హైదరాబాద్ : యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకూ రాష్ట్రాన్ని పాలించిన ప్రతి సీఎంకు ఓ బ్రాండ్ ఉంది. తాను కూడా ఓ బ్రాండ్ క్రియేట్ చేశాన కుంటున్నానని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తరగతి గదులు బలంగా ఉంటేనే దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఏటా లక్షమందికి పైగా విద్యార్థులు తెలంగాణలో బీటెక్ పూర్తి చేస్తున్నారు. కానీ వారిలో నాణ్యత ఎంతంటే.. ఎవరి దగ్గరా సమా ధానం లేదన్నారు. విద్యార్థుల్లో స్కిల్స్ పెంచేందుకే యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రతీ పోలీస్ సిబ్బందికి ఇది అత్యంత ముఖ్యమైనదనిచ తమ ఎన్నికల మేనిఫెస్టోలోనే ఈ స్కూల్ ఏర్పాటును చేర్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు పడినట్టు సీఎం చెప్పారు. నెహ్రూ దార్శనికతతోనే భారత్ గ్లోబల్ స్థాయిలో ఎదిగిందని తెలిపారు. దేశ చరిత్రలో ఎంతో మంది ముఖ్యమంత్రులు, ప్రధానులు వచ్చినా.. వారిలో కొంతమంది తీసుకున్న నిర్ణయాలే చరిత్రను మలుపు తిప్పాయన్నారు.ప్రతి ముఖ్యమంత్రికి ఒక ప్రత్యేకమైన బ్రాండ్ ఉందని సీఎం చెప్పారు. ఎన్టీఆర్ రూ.2 బియ్యం ద్వారా పేదల మనసుల్లో నిలిచిపోయారని, హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధితో చంద్రబాబు నాయుడు తనదైన గుర్తింపు తెచ్చుకున్నారని, వైఎస్ రైతు బాంధవుడిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. అలాగే తాను "యంగ్ ఇండియా" అనే బ్రాండ్‌ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.

### యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రూ. 30 లక్షల సహాయం




తొలిఅడుగు, భూదాన్ పోచంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 10 : హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న మంచిరేవులోని యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి రూ. 30 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. గురువారం సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంబోత్సవం చేయగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దిద్దిళ్ళ శ్రీదర్ బాబు ప్రకటించారు.

## మమతా బెనర్జీకి కోర్టు ధిక్కార నోటీసు



తొలిఅడుగు, కోల్‌కతా: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చిక్కుల్లో పడ్డారు. రాష్ట్ర స్కూల్ సర్వీస్ కమిషన్ రిక్రూట్‌మెంట్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బహిరంగంగా విమర్శించడంపై ఆమెకు కోర్టు ధిక్కార నోటీసు జారీ అయింది. స్వచ్ఛంద సంస్థ 'ఆత్మదీప్' తరఫున న్యాయవాది సిద్ధార్థ్ దత్తా ఈ నోటీసులు జారీ చేశారు. ఎస్ఎస్‌సీ రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలు జరిగాయంటూ 26,000 మంది

2

## ఇంకెన్నాళ్లీ... అరాచకం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : పీరియడ్స్ వచ్చిన విద్యార్థినిని క్లాస్ రూమ్ బయట కూర్చోపెట్టి పరీక్ష రాయించింది ఓ స్కూల్ యాజమాన్యం. ఆ వివరాలు.. ఈ అమానుష సంఘటన తమిళనాడు, కోయంబత్తురులోని సెంగుట్టై ప్రాంతం లోని ఓ ప్రైవేటు స్కూల్‌లో వెలుగు చూసింది. 8వ తరగతి చదువు తున్న విద్యార్థినికి స్కూల్‌కి వచ్చాక

2

## దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఫేమస్



తొలిఅడుగు, డెస్క్ : పంబన్ పాత రైల్వే బ్రిడ్జి.. నౌకలు వచ్చినప్పుడు, రెండు భాగాలుగా ఓపెన్ అయి ఓడలకు దారి ఇస్తుంది. అయితే ఈ కొత్త రైల్వే బ్రిడ్జి

2


## ఏపీలో ఢిల్లీకి.. మించిన లిక్కర్ స్కామ్



తొలిఅడుగు, అనంతపురం: ఆంధ్ర ప్రదేశ్‌లో ఢిల్లీకి మించిన లిక్కర్ స్కామ్ జరిగి ందని... ఈ కేసులో బాధ్యులు ఎవరూ తప్పించుకోలేరని

2

### ఏపీ హైకోర్టులో పోసాని
## కృష్ణమురళికి ఊరట



తొలిఅడుగు, హైదరాబాద్ : సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట లభించింది. గతవారం ఆంధ్రప్రదేశ్‌లోని సూళ్లూరుపేట పోలీసులు పోసానిపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోసాని హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ నేడు విచారణకు రాగా.. పరిశీలించిన కోర్టు, పోసానిపై తదుపరి చర్యలు చేపట్టవద్దని పోలీసులను ఆదేశించింది. ఈ కేసులో సెక్షన్ 111తో పాటు, ఒక మహిళను అసభ్యంగా చిత్రీకరించారనే ఆరోపణలతో పోసానిపై అదనపు సెక్షన్లు చేర్చడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తమ ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరించారంటూ విచారణ అధికారి మురళీకృష్ణపై సీరియస్ అయింది. ఈ సెక్షన్లు ఎలా వర్తిస్తాయని నిలదీసింది. మురళీకృష్ణకు ఫామ్ 1 నోటీసు జారీ చేసి, రిప్లై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. కేసు తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.


### పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు
## 2 నెలల్లో పూర్తి చేయండి




తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15,644 పోలీస్ కానిస్టేబుళ్ల నియామకం కోసం 2022 ఏప్రిల్ 25న నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించిన కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ స్టేట్‌లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన అత్యున్నత ధర్మాసనం రాష్ట్ర హైకోర్టు తీర్పును సమర్థిస్తూ తీర్పులు వెలువరించింది. ఈ మేరకు బుధవారం విచారణ జరపగా జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పు ప్రకారం వివాదాస్పద ప్రశ్నలను నిపుణుల కమిటీకి ప్రతిపాదించి రెండు నెలల్లోపు మొత్తం నియామక ప్రక్రియను పూర్తిచేయాలని బోర్డును ఆదేశించింది. అలాగే ఇప్పటికే

2

## తిరుమలలో సాలకట్ల వసంతోత్సవాలు



తొలిఅడుగు, తిరుపతి: తిరుమలలో గురువారం నుంచి మూడు రోజుల పాటు సాలకట్ల వసంతోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ఆలయం వెనుక వైపున వున్న వసంతమండపంలో వసంతోత్సవాలను అర్చకులు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి స్వర్ణ రథంపై తిరుమాఢ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. కాగా

2

# మమతా బెనర్జీకి కోర్టు ధిక్కార నోటీసు

**మొదటిపేజీ తరువాయి** టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఏప్రిల్ 3న సుప్రీంకోర్టు సమర్థించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఏప్రిల్ 8న బహిరంగంగా మమతాబెనర్జీ తప్పుపట్టడం అత్యున్నత న్యాయస్థానానికి ఉన్న అథారిటీని బలహీనపరచడమేనంటూ ఆమెకు పంపిన నోటీసులో స్వచ్ఛంద సంస్థ పేర్కొంది. సుప్రీంకోర్టుకున్న అధికారాలను ఉద్దేశ్యపూర్వకంగా ధిక్కరించినట్టు స్పష్టమవుతోందని, తీర్పును వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని ప్రోత్సహించే విధంగా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయని ఈ నోటీసు పేర్కొంది. కాగా, 26,000 మంది టీచర్ల నియమకాల రద్దును మమతా బెనర్జీ ఇటీవల సవాలు చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఎవరి ఉద్యోగమైనా ఊడబెరికే హక్కు ఎవరికుంటుంది? ఎవరికీ ఉండదు. మా ప్లాన్ 'ఏ' రెడీగా ఉంది, బి,సి,డి,ఈ కూడా రెడీగా ఉంది. ఈ మాట అన్నందుకు నన్ను జైలులో పెట్టొచ్చు. అయినా ఖాతరు చేయను" అని మమతా బెనర్జీ అన్నారు. కోర్టు నిర్ణయం వెనుక "కుట్ర" ఉందని కూడా ఆరోపించారు. విద్యావ్యవస్థను నాశనం చేయడమే లక్ష్యమని, అర్హులైన టీచర్లను దొంగలు, అనర్హులుగా ముద్రవేసే ప్రయత్నం జరుగుతోందని అన్నారు

# ఇంకెన్నాళ్లీ అరాచకం

**మొదటిపేజీ తరువాయి**

పీరియడ్స్ వచ్చాయి. దాని గురించి ప్రిన్సిపాల్‌కి చెప్పింది. విషయం తెలుసుకుని స్టూడెంట్‌కి మద్దతుగా ఉండాల్సిన ప్రిన్సిపాల్ కాస్త.. అమానుషంగా వ్యవహరించింది. పీరియడ్స్ రావడం మహా పాపం అన్నట్లుగా భావించి.. విద్యార్థినిని క్లాస్ రూమ్ బయట కూర్చొబెట్టింది. అక్కడే కూర్చోని పరీక్ష రాయాల్సిందిగా ఆదేశించింది. క్లాస్ పిల్లలందరి ముందు ప్రిన్సిపాల్ ఇలా చేయడంతో ఆ విద్యార్థిని తీవ్రంగా మనస్థాపం చెందింది. బాధపుడుతూనే క్లాస్ రూమ్ బయటకు వెళ్లి కూర్చొని.. అక్కడే పరీక్ష రాసింది. ఇంతలో విద్యార్థిని తల్లి స్కూల్‌కి వచ్చింది. కుమార్తె క్లాస్ బయట ఉండటం చూసి.. ఏమైందని ప్రశ్నించింది. అప్పుడా విద్యార్థిని.. జరిగిన దాని గురించి తన తల్లికి చెప్పింది. తన బిడ్డ పట్ల ఇంత అమానుషంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది ఆ తల్లి. స్కూల్లో ఇంత అరాచకంగా ప్రవర్తించడం ఏంటని ప్రశ్నించింది. ఇక ఈ ఏడది, జనవరిలో ఉత్తరప్రదేశ్‌లో ఈ తరహా సంఘటననే వెలుగు చూసింది. ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థిని.. పరీక్షకు వెళ్ళేముందు.. తనకు పీరియడ్స్ వచ్చాయని.. సానిటరీ ప్యాడ్ ఇవ్వాల్సిందిగా స్కూల్ ప్రిన్సిపాల్‌ని అడిగింది. ఓ గంట తర్వాత వారు వచ్చి.. సదరు విద్యార్థినిని ఇంటికి వెళ్లిపోమని చెప్పారు. ఇక విషయం తెలుసుకున్న బాలిక తండ్రి.. దీనిపై మహిళా సంక్షేమ శాఖ, రాష్ట్ర మహిళా కమిషన్‌కి ఫిర్యాదు చేశాడు. పీరియడ్స్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన స్కూల్‌లోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవం దారుణ అంటున్నారు వీటి గురించి తెలిసిన జనాలు.

## దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఫేమస్

మాత్రం నౌకలు వచ్చినప్పుడు లిఫ్ట్ లాగా పైకి వెళుతుంది. శ్రీరామనవమి రోజున మధ్యాహ్నం 12.45గంటలకు ప్రధాని మోదీ పంబన్ నుంచి రిమోట్ నొక్కి వంతెనను ప్రారంభించారు. ఆ తర్వాత రామేశ్వరం నుంచి తాంబరానికి ప్రత్యేక రైలు పరుగులు తీసింది. అనంతరం ఓ కోస్ట్ గార్డ్ షిప్ తొలిసారి కొత్త బ్రిడ్జి కింద నుంచి వెళ్లింది. రామేశ్వరం ద్వీపంలోని ఈ పంబన్ ప్రాంతానికి, రామాయణ ఇతిహాసంతో కూడా సంబంధం ఉంది. రామేశ్వరంలోని ధనుష్కోటి నుంచి వానరుల సాయంతో శ్రీరాముడు రామసేతును నిర్మించాడని రామాయణం చెబుతోంది. అలా మన సాంస్కృతిక వారసత్వానికి కూడా పంబన్ వంతెన ఓ వారధిలా ఉంది.

# రైతులకు ఒక న్యాయం.. సీఎంకు ఒక న్యాయమా?

తొలిఅడుగు, హైదరాబాద్ : కంచె గచ్చిబౌలి భూముల్లో రేవంత్ సర్కారు జరుపుతున్న పర్యావరణ విధ్వంసం, ఉల్లంఘనలు, హెచ్ సీ యూ విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులు, పర్యావరణ వేత్తలు లేవనెత్తుతున్న అంశాలు, వాస్తవాలతో కూడిన నివేదికను హొటల్ తాజ్ కృష్ణలో సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి అందించిన మాజీ మంత్రి హరీశ్ రావు నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రతినిధి బృందం. అనంతరం తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రతినిధులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కంచ గచ్చిబౌలి భూముల్లో రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియమ నిబంధనలు ఉల్లగించింది పండుగ రోజులుల, సెలవు దినాల్లో పర్యావరణ విధ్వంసం చేసింది. అన్ని వివరాలతో సెంట్రల్ కమిటికి నివేదించాం. అడవుల విధ్వంసం, వన్య ప్రాణుల పట్ల ప్రభుత్వం దారుణంగా వ్యవహరించింది. 11 పేజీలతో రిప్రెంజంటేషన్ ఇచ్చాం. దాదాపు 200 పేజీల డాక్యుమెంట్స్ ఇచ్చాం కమిటీ మమ్మల్ని ప్రశ్నలు వేసారు,

# పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు 2 నెలల్లో పూర్తి చేయండి

**మొదటిపేజీ తరువాయి** పూర్తయిన నియామకాలపై ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్‌బోర్డు మొత్తం 15,644 కానిస్టేబుల్ పోస్టుల నియామకానికి సంబంధించి రెండేళ్ల క్రితం అంటే 2023 ఏప్రిల్ 30న రాత పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షలో 12 ప్రశ్నలు తప్పుగా ఉన్నాయని పలువురు అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ సంస్థ ప్రిలిమినరీ కీని నిపుణుల కమిటీకి ప్రతిపాదించి దాని సిఫార్సుల ఆధారంగా 2023 మే 30న తుది ఆన్సర్ కీ విడుదల చేసింది. అయితే కొందరు అభ్యర్థులు దాన్ని సవాల్‌చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ విచారించిన ఏకసభ్య ధర్మాసనం ఆ పిటిషన్లపై విచారించి నాలుగు ప్రశ్నలను తొలగించాలని ఆదేశించింది. దీంతో పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆ తీర్పును సవాల్‌చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. అది ఏకసభ్య ధర్మాసనం తీర్పును పక్కనపెట్టి.. మొత్తం 12 ప్రశ్నలను ఉస్మానియా యూనివర్సిటీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సంయుక్తంగా ఏర్పాటు చేసే స్వతంత్ర నిపుణుల కమిటీకి నివేదించాలని 2024 జనవరి 1న ఆదేశించింది. నాలుగు వారాల్లోపు కమిటీ పరిశీలించి రిక్రూట్‌మెంట్ బోర్డుకు సిఫార్సు చేయాలని, అలాగే నియామకాలు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని తీర్పు ఇచ్చింది.

దీంతో హైకోర్టు తీర్పును సవాల్‌చేస్తూ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు 2024 జనవరి 24న సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు తీర్పుపై స్టే విధిస్తూ నియామకాలు చేపడితే తుది తీర్పునకు లోబడి ఉంటాయని పేర్కొంటూ సుప్రీంకోర్టు 2024 ఫిబ్రవరి 2న మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. తాజాగా ఆ పిటిషన్‌పై విచారణ జరిగిన సుప్రీంకోర్టు ధర్మాసనం బోర్డు తీరును తప్పుబట్టింది. హైకోర్టు తీర్పు ప్రకారం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి రెండునెలల్లో మొత్తం నియామక ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించింది. అయితే ఇప్పటికే పూర్తైన 15,474 మంది అభ్యర్థుల నియామకాలను డిస్టర్బ్ చేయకుండా మిగిలిన 854 పోస్టుల నియామకాలు 2 నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ ఎస్ఎల్‌పీని రద్దు చేస్తున్నట్లు కోర్టు ప్రకటించింది.

# తిరుమలలో సాలకట్ల వసంతోత్సవాలు

**మొదటిపేజీ తరువాయి** వసంతోత్సవాల నేపథ్యంలో మూడు రోజుల పాటు పలు ఆర్జిత సేవలను టీటీడి అధికారులు రద్దు చేశారు. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. గురువారం ఉదయం 6.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా మలయప్ప స్వామి నాలుగు మాఢవీధులలో ఊరేగుతూ దర్శనమిచ్చారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేస్తారు. ఇక్కడ వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తయిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

రెండవరోజు శుక్రవారం భూ సమేత మలయప్పస్వామి ఉదయం 8 నుండి 10 గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాఢ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. మూడో రోజు (చివరిరోజు) శనివారం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారితో పాటుగా సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి సాయంకాలానికి ఆలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. కాగా ప్రతి రోజు సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు. వసంత ఋతువులో మలయప్పస్వామికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ'మని పేరు ఏర్పడింది. ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలను కూడా నివేదించడం ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ. వసంతోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో ఈరోజు తిరుప్పావడ సేవ నిర్వహిస్తారు. కాగా ఈ రోజు నుంచి 3 రోజుల వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ అధికారులు రద్దు చేసారు.

# ఏపీలో ఢిల్లీకి మించిన లిక్కర్ స్కామ్

**మొదటిపేజీ తరువాయి** ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన అనంతపురంలో మీడియాతో మాట్లాడుతూ... ఇప్పటికే లిక్కర్ స్కామ్‌కు సంబంధించి సిట్ పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తోందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక మంచి మద్యం పాలసీ అమలు చేస్తున్నామన్నారు. గత వైసీపీ పాలనలో లక్ష కోట్లు నాన్ డిజిటల్ పేమెంట్స్ జరిగాయని... ఇప్పుడు 52 శాతం డిజిటల్ పేమెంట్స్ ఉన్నాయని, ఏపీ బార్డర్స్‌లో మద్యం విక్రయాలు బాగా పెరిగాయన్నారు. దీని వలన రాష్ట్రానికి ఆదాయం భారీగా పెరిగిందని మంత్రి తెలిపారు. బెల్టు షాపుల మీద ఉక్కు పాదం మోపుతున్నామని, బెల్టు షాపు అనుబంధంగా ఉన్న షాపుల లైసెన్స్ రద్దు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, హత్యలు, అక్రమ కేసులతో రెచ్చిపోయారని, 44 రోజుల పాటు తాను కూడా రాజమండ్రి జైల్లో ఉన్నానని చెప్పారు. జగన్ పాపిరెడ్డిపల్లిలో పోలీసుల్ని బట్టలూడదీస్తానంటూ వ్యాఖ్యలు చేశారని, టీడీపీ నేతల్ని ఇబ్బంది పెట్టిన పోలీసులకు ప్రమోషన్లు ఇచ్చారని అన్నారు. జగన్ పోలీసుల ప్రతిష్టను, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని, వాళ్లు అధికారంలోకి వస్తే తలలు తీస్తామని ఓ మాజీ మంత్రి (కారుమూరి నాగేశ్వరరావు) అంటున్నారని, ఖచ్చితంగా వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# ప్రమాద ప్రదేశం వరకు కన్వేయర్ బెల్టు పొడిగింపు

- కొనసాగుతున్న సహాయక చర్యలు
- ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వెల్లడి



తొలిఅడుగు, హైదరాబాద్ : నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామంలో గల ఎస్ఎల్బీసీ సొరంగ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు. గురువారం ఎస్ఎల్బిసి టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద ప్రమాద ప్రదేశంలో కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, నిర్వహించారు.ఎస్ఎల్బీసీ, సొరంగ ప్రమాదం సంభవించిన ప్రాంతంలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు సహాయక బృందాలు అవిశ్రాంతంగా కృషి చేస్తు, సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారని తెలిపారు. సహాయక చర్యల్లో భాగంగా ప్రమాద స్థలం వరకు కన్వేయర్ బెల్టు ను పొడిగిస్తూ తద్వారా ప్రమాద ప్రదేశంలోని మట్టిని తవ్వే ప్రక్రియ మరింత వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల నిర్విరామంగా ఐదు ఎస్కవేటర్ ల తో మట్టి తవ్వకాలు, చేపడుతూ సహాయక చర్యలకు అడ్డంకిగా ఉన్న స్టీల్ భాగాలను టన్నెల్ బయటికి తరలిస్తున్నట్లు ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, వివరించారు. నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని అత్యధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటకు తరలిస్తు సహాయక బృందాలు పూర్తిస్థాయిలో సమన్వయంతో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. సహాయక బృందాలకు అవసరమైన అన్ని రకాల సహాయ సామాగ్రిని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతున్నట్లు, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సహాయక సిబ్బందికి అవసరమైన అన్ని వసతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చెందిన సహాయక బృందాలు ప్రతిరోజు సమీక్షలో పాల్గొంటూ చేయవలసిన సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, వివరించారు.ఈ సమీక్ష సమావేశంలో, ఆర్మీ అధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారులు, హైడ్రా అధికారి, దక్షిణ మధ్య రైల్వే అధికారి, తదితరులు పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ కలయిక

**– రజతోత్సవ సభతో సత్తా చాటుదాం కొమిరిశెట్టి సాయిబాబా**

తొలిఅడుగు, శేరిలింగంపల్లి, మియాపూర్: ఈ నెల 27న వరంగల్ లో పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయడమే లక్ష్యంగా, అందుకు సన్నాహకంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం శేరిలింగంపల్లి సీనియర్ సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి రంగా రావు ఆద్వర్యంలో నిర్వహించారు. మియాపూర్ లోని అతిధి ఫంక్షన్ హాల్ లో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉద్యమకారులు నాయకులు ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం లో భాగంగా సాయిబాబా, రోజాదేవి మాట్లాడుతూ ఏప్రిల్ 27 న... జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ప్రతీ డివిజన్ నుండి ముఖ్య నాయకులు, ప్రతి కార్యకర్త హాజరై సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్,పురుషోత్తం యాదవ్, మిద్దేల మల్లా రెడ్డి, హరీష్ రావు, రవీందర్ యాదవ్, బాబు మోహన్ మల్లేష్, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, శేఖర్ గౌడ్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా, శ్రీనివాస్, బాబూమియా, జమీర్ సలీం, భద్రయ్య, సతీష్ రావు, అలాఉద్దీన్ పటేల్, రాములు, పెద్ద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# ట్రేడింగ్‌లో లాభాలంటూ 62 లక్షలు టోకరా

తొలిఅడుగు, : ఫేస్‌బుక్‌లో ట్రేడింగ్ ప్రకటనను క్లిక్ చేసిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కి రూ. 62 లక్షలు పోగొట్టుకున్నాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. నేరెడ్‌మెట్‌కు చెందిన బాధితుడికి ఫిబ్రవరి నెలలో ఫేస్‌బుక్‌లో ట్రేడింగ్ యాడ్ కనిపించింది. దానిని క్లిక్ చేసి పేరు, ఫోన్ నంబర్ లాంటి వివరాలు ఇచ్చాడు, దీంతో బాధితుడి ఫోన్ నంబర్‌ను ఐసీఐసీఐ సెక్యూరిటీస్ గ్రూప్ డీ2 పేరుతో ఉన్నవాట్సాప్ గ్రూప్‌లో చేర్చారు. అక్కడ ట్రేడింగ్ గూర్చి మెళకువలు చెప్పినట్లు నటిస్తూ రోజు 30 శాతం వరకు లాభాలొస్తాయంటూ సైబర్‌నేరగాళ్లు నమ్మించారు. ఆ తరువాత ఐసీఐసీఐఎంపీఆర్ఓ.కామ్ పేరుతో ఉన్న వెబ్‌సైట్ లింక్‌ను పంపించారు, అది క్లిక్ చేయగానే బాధితుడి ఫోన్ నెంబర్‌తో డీమాంట్ అకౌంట్ ఓపెన్ అయినట్లు మేసేజ్ వెళ్లింది. మొదట రూ. 10 వేలు పెట్టుబడి పెట్టడంతో 2 వేలు లాభం కన్పించింది. ఇక అదంతా నిజమని నమ్మిన బాధితుడు ఆ తరువాత దఫ దఫాలుగా రూ. 11,61,300 పెట్టుబడి పెట్టాడు. స్కీన్‌ప్రై లాభాలు కన్పిస్తుండడంతో లాభాలు వస్తున్నాయని అనుకున్నాడు. ఇంతలోనే ఐపీఓలు కొంటే మంచి లాభాలొస్తాయంటూ సైబర్‌నేరగాళ్లు నమ్మించారు, ఫలాన కంపెనీ ఐపీఓకు దరఖాస్తు చేసుకోవాలని 50 శాతం డిస్కౌంట్ వస్తుందంటూ నమ్మించి రూ. 30 లక్షల షేర్లు కొనిచ్చారు.. అనంతరం మరో కంపెనీ ఐపీఓ షేర్లకు పెట్టుబడి పెట్టించారు. ఆ తరువాత పెట్టుబడికి డబ్బు లేకుంటే లోన్ ఇస్తారంటూ నమ్మించారు. అప్పటికే రూ. 62 లక్షల వరకు పలుమార్లు పెట్టుబడి పెట్టిన బాధితుడికి యాప్‌లో ఆయా షేర్ల విలువ కోటి రూపాయలకుపైగా కన్పిస్తోంది. ఇక వాటిని విత్‌డ్రా చేసుకోవాలని బాధితుడు ప్రయత్నించాడు, అయితే మీరు రూ. 37 లక్షలు లోన్ తీసుకున్నారు వాటిని చెల్లించిన తరువాత మీకు ఆ ఖాతాలో ఉన్న డబ్బు విత్‌డ్రా చేసుకునేందుకు అనుమతి ఉంటుందంటూ సైబర్‌నేరగాళ్లు సూచించారు. దీంతో ఇదంతా అనుమానాస్పదంగా ఉందని భావించిన బాధితుడు సికింద్రాబాద్ మారేడ్‌పల్లిలోని ఐసీఐసీఐ సెక్యూరిటీస్ అఫీస్‌కు వెళ్లి ఆరా తీయడంతో అదంతా ఫేక్ అని తేలింది. దీంతో తనను రూ. 62 లక్షలు చీటింగ్ చేశారంటూ బాధితుడు రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.




**మార్ఫింగ్ ఫొటోలతో వివాహితను..**

హైదరాబాద్‌కు చెందిన 21 ఏళ్ల యువతికి గతంలో మెహిదీ పట్నానికి చెందిన అకుల్ సింగ్ అనే వ్యక్తితో పెండ్లి సంబంధం కుదిరింది. అయితే కొన్ని కారణాల వల్ల చివరి నిమిషంలో వారి పెండ్లి ఆగిపోయింది. దీంతో ఆమె మరొకరిని వివాహం చేసుకున్నది. ఈ నేపథ్యంలో అకుల్‌సింగ్ ఇన్‌స్టాలో ఓ నకిలీ ఐడీ తయారు చేసుకొని దాని ద్వారా వివాహితకు చెందిన మార్ఫింగ్ ఫొటోలు, ఆమె చెల్లెలికి చెందిన మార్ఫింగ్ ఫొటోలు .. తయారు చేస్తాడు. వాటిని సదరు వివాహితకు పంపి బ్లాక్ మెయిల్ చేశాడు. ఈ క్రమంలో వివాహిత.. ఈ సమస్య పరిష్కారం కోసం అకుల్ సింగ్‌ను సంప్రదించి.. సదరు ఐడీ ద్వారా తనకు జరిగిన అన్యాయంపై వివరిస్తుంది. దీన్ని పరిష్కరిస్తానని వివాహితకు హామీ ఇచ్చిన అకుల్ సింగ్%ొ% తాను సృష్టించిన ఫైక్ ఐడీకే 6 లక్షల రూపాయలు పంపినట్టుగా చాట్ చేస్తాడు. ఆ స్కీన్ షాట్‌లను ఓ సాక్ష్యంగా వివాహితకు పంపి.. సమస్య పరిష్కారమైనట్టుగా నమ్మించే ప్రయత్నం చేశాడు. తనకు 6 లక్షల రూపాయలు తిరిగి ఇవ్వాల్సిందిగా ఆమెకు చెబుతాడు. అయినప్పటికీ ఫేక్ ఐడీ నుంచి మార్ఫింగ్ ఫొటోలు ఆగకపోవడంతో అనుమానం పెరిగిన వివాహిత తన భర్త ద్వారా సైబర్ పోలీసులను ఆశ్రయించడంతో పోలీసులు విచారణ జరిపి అకుల్‌సింగ్‌ను అరెస్టు చేశారు.

**డిజిటల్ అరెస్టు చేసిన వ్యక్తి అరెస్టు**

నగరానికి చెందిన 72ఏళ్ల వ్యక్తికి ముంబై ఎయిర్‌పోర్ట్ నుంచి మాట్లాడుతున్నామంటూ..ఓ కాల్ వచ్చింది. సదరు వ్యక్తి పేరు మీద ముంబై నుంచి ఇరాన్‌కు ఫెడెక్స్ ఇంటర్నేషనల్ సర్వీస్‌కు ఒక పార్సిల్ వచ్చిందని చెప్పారు. ఈ పార్సిల్‌లో డ్రగ్స్ ఉన్నాయని దీని తక్షణ విచారణ నిమిత్తం ముంబై క్రైమ్ పోలీసులు, నార్కొటిక్ విభాగం వారితో ఫోన్ కాల్ కనెక్ట్ చేస్తున్నామని తెలిపారు. సదరు వ్యక్తికి అనేక రాష్ట్రాల్లో బ్యాంకు అకౌంట్లు ఉన్నాయని చెబుతూ హైదరాబాద్‌లో ఉన్న బ్యాంక్ అకౌంట్ వివరాలు చెప్పడంతో.. బాధితుడు మాట్లాడుతున్నవాళ్లు పోలీసులేనని నమ్మక తప్పలేదు. ఇలా భయపెట్టి సైబర్ నేరగాళ్లు 19.6 లక్షలు తమ అకౌంట్లలోకి జమ చేయించుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన సైబర్ క్రైమ్ పోలీసులు యూపీ లోని గజియాబాద్‌కు చెందిన రంజిత్‌కుమార్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు.

# హెచ్ సీ యులో ముగిసిన సుప్రీం కోర్టు సాధికారిక కమిటీ పర్యటన



తొలిఅడుగు, శేరిలింగంపల్లి : సుప్రీం కోర్టు సాధికారిక కమిటీ గురువారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ లో పర్యటించింది. గచ్చిబౌలిలో క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాలు సేకరించారు. గత కొన్ని రోజులుగా హెచ్ సి యు భూములపై వివాదం ముదురుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం కంచె గచ్చిబౌలి భూముల వద్దకు సాధికారిక కమిటీ చైర్మన్ సిద్దాంత దాస్ తో పాటు బృందం చేరుకున్నారు. వాస్తవ పరిస్థితులపై ఆరా తీశారు. అయితే ఆ కమిటీని కలవడానికి విద్యార్థులకు అనుమతి ఇవ్వలేదు. గంటపాటు భూములను పరిశీలించారు. అనంతరం కమిటీ సభ్యులు జూబ్లీహిల్స్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రానికి వెళ్లింది. ఏవైనా అభిప్రాయాలు తెలపడానికి హెచ్ సీ యు విద్యార్థుల బృందానికి కేవలం ఐదుగురు మాత్రమే రావాలని అవకాశం ఇచ్చినట్లు తెలిసింది. సుప్రీం కోర్టు సాధికారిక కమిటీ పర్యటన పట్ల తెలంగాణ లో ఆసక్తి నెలకొంది. ఎటువంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాలి.

# చందానగర్ ఇన్ స్పెక్టర్ గా సుంకరి విజయ్




తొలిఅడుగు, చందానగర్: చందానగర్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ గా సుంకరి విజయ్ నియమితులయ్యారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సుంకరి విజయ్ ని చందానగర్ ఇన్ స్పెక్టర్ గా బదిలీ చేస్తూ సైబరాబాద్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా ఇక్కడ ఇన్ స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న పాలవెల్లి సైబరాబాద్ క్రైమ్స్ విభాగానికి బదిలీ అయ్యారు. కాగా సుంకరి విజయ్ గురువారం సాయంత్రం పాలవెల్లి నుంచి చార్జ్ తీసుకున్నారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. ఈ క్రమంలో పలువురు నాయకులు పాలవెల్లికి వీడ్కోలు, విజయ్ కి స్వాగతం పలికారు.

# వర్సిటీల బంద్ విజయవంతం

తొలిఅడుగు, కాంట్రాక్టు అధ్యాపకుల అక్రమ అరెస్టులకు నిరసనగా కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ పిలుపుమేరకు గురువారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన యూనివర్సిటీల బంద్ విజయవంతమైంది. ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, మహాత్మాగాంధీ, అంబేద్కర్ విశ్వవిద్యాలయాలు నిరసనలతో హోరెత్తాయి. ఉదయం నుంచి జేఏసీ నాయకులు ర్యాలీలు తీశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళనకు దిగారు. 'అక్రమ అరెస్టులు సిగ్గు సిగ్గు.. వుయ్ వాంట్ జస్టిస్.. ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం' అని నినదించారు. జీవో-21ను రద్దు చేయాలని బాసర ట్రిపుల్ ఐటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆర్జీయూకేటీ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించారు. కూకట్‌పల్లి జేఎన్టీయూహెచ్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు విధులు బహిష్కరించారు. అనంతరం వర్సిటీ వైస్ చాన్స్‌లర్ టీ కిషన్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ జీవీ నరసింహారెడ్డికి వినతిపత్రాలు అందజేశారు. ఖమ్మం వర్సిటీ పీజీ, వ్యాయామ కళాశాలల ఎదుట ధర్నా నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జేఎన్‌టీయూల్లో తరగతులు బహిష్కరించి పోలీసుల తీరును ఖండించారు. పాలమూరు వర్సిటీలో అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదుట బైఠాయించారు. తెలంగాణ వర్సిటీ సౌత్ క్యాంపస్‌లో బంద్ పాటించారు. అధ్యాపకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

## మండలంలో విస్తృతంగా పర్యటించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్.!





తొలి అడుగు, కారేపల్లి, ఏప్రిల్ 10 : మండలంలో పలు గ్రామాల్లో వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ గురువారం విస్తృతంగా పర్యటించారు. శాంతినగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఇరప సత్యం గుండెపోటు కారణంగా నిన్న మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించారు వారికి నివాళి అర్పించడం జరిగింది. అదేవిధంగా సీతారాంపురం గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు పోలూరు రామారావు గారి సోదరుడు పోలూరు నాగేశ్వరరావు మరణించడం జరిగింది వారికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు హనుమకొండ రమేష్ బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్ ఎస్కే గౌస్ ఉద్దీన్ బానోత్ రాజేష్ నాయక్ నాగరాజు రామారావు అప్పారావు హరీష్ కోటేశ్వరరావు హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డిచెర్ల గ్రామ ముస్లింల నూతన కమిటీ ఎన్నిక

తొలిఅడిగు, జనగామ, ఏప్రిల్ 10 : వడ్డిచెర్ల గ్రామ ముస్లింల నూతన కమిటీని ముస్లిం అందరి సమక్షంలో మజీద్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు సయ్యద్ అఫ్జల్, ఉపాధ్యక్షులు: మొహమ్మద్ షరీఫ్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ సూరజ్, కోశాధికారి మొహమ్మద్ ఎగ్బాల్, అడ్వైజర్లుగా మొహమ్మద్ జలీల్, మొహమ్మద్ ఎగ్బల్, మొహమ్మద్ అర్షాద్ బాబా, సభ్యులుగా మొహమ్మద్ ఫక్రుద్దీన్, మొహమ్మద్ యాకుబ్, సయ్యద్ యాకుబ్, మొహమ్మద్ మాశు, మొహమ్మద్ జావేద్, మొహమ్మద్ పాషా, మొహమ్మద్ ఎక్బల్ మొహమ్మద్ అజీజ్, మహమ్మద్ యాకుబ్ లను ఎన్నుకున్నారు.



## గ్రామపంచాయతీ లో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 10 : భారతీయ జనతా పార్టీ బెల్లంపూర్ గ్రామ ముఖ్య నాయకులు , కార్యకర్తలు గురువారం భారతమాత ముద్దుబిడ్డ భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని బైలాంపూర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ రాజుకి ఇవ్వడం జరిగింది. రేషన్ షాపులో మోడీ చిత్రపటం ఇచ్చి గరిబ్ కళ్యణ్ యోజన పథకం ద్వారా రేషన్ షాపుల్లో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి సన్న బియ్యం పథకం గురించి లబ్ధిదారులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా నాయకులు పల్లె రమేష్ యాదవ్ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు స్వామి గౌడ్ మండల సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి సర్ది కృష్ణారెడ్డి బూత్ అధ్యక్షులు కనకయ్య యాదవ్ మల్లేష్ గౌడ్ వెంకట్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి నందా రెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వడగండ్ల వాన భీభత్సం

**- పంట పొలాల్లోనే వడ్లు నేల మట్టం**



తొలి అడుగు, చిన్నకోడూరు, ఏప్రిల్ 10 : చిన్నకోడూరు మండల పరిధి లోని ఎల్లాయిపల్లి కొత్తపల్లి ఇబ్రహీంనగర్, రామునిపట్ల, గోనేపల్లి ఆయా గ్రామాలలోని వడగల్లుల వాన బిమోత్సవం సృష్టించింది .గురువారం తెల్లవారుజామున రాళ్లవాన ఉరుములు మెరుపులతో భారీగా వడ్లు వర్షం కురిసింది, కోత దశకు వచ్చిన వరి చేన్లు వడగల్లులు దాటికి నేలపాలయ్యాయి. వరి పొలాలలోనే తడిసి ముద్దయిన వరి ధాన్యాలు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్రె.మాణిక్యం మాట్లాడుతూ అకాల వర్షాలకు రాళ్ల పడి వడ్లు వర్షంలో దెబ్బ తినడం జరిగింది అన్నారు. ఒక రైతు గాను నష్టపరిహారం 50 వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బాబు, బండారి. రాజయ్య, కర్రె .పోచయ్య, రత్నయ్య, మల్లేశం, తిరుపతి, రాజు, అంజయ్య ,మల్లేశం, జీవరత్నం ,బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వడ గండ్ల వాన తో రైతన్న అరుగాల కష్టం నేల పాలు అయిందని ఆవేదన వ్యక్తం చేసిన హరీష్ రావు

**- సిద్దిపేట నియోజకవర్గం లో వడగండ్ల వానకు పంటలకు తీవ్ర నష్టం...**

**- ప్రభుత్వం వెంటనే 20 వేల రూపాయల పంట నష్ట పరిహారం అందించాలి..**

**- సిద్దిపేట జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులతో ఫోన్ లో మాట్లాడి పంట నష్టం జరిగిన జాబితా ను ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరిన హరీష్ రావు గారు..**

**- వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటన చేయాలి..**

**- నిన్న కురిసిన అకాల వర్షాల కు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు...**



తొలి అడుగు, చిన్నకోడూరు, ఏప్రిల్ 10 : సిద్దిపేట నియోజకవర్గం లో నిన్న బుధవారం రాత్రి కురిసిన అకాల వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులను అదుకోవాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు సిద్దిపేట నియోజకవర్గం లో బుధవారం రాత్రి వడ గండ్ల వర్షం అన్నదాత లకు తీవ్ర నష్టం చేసిందని, రైతుల అరుగాళ్ల కష్టం నేల పాలు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. నియోజకవర్గం లో వరి, మొక్కజొన్న, మామిడి పంటల పై అకాల వర్షం తీవ్ర నష్టం చేసిందన్నారు.. నష్ట పోయిన పంటలకు 20వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులతో ఫోన్ లో మాట్లాడిన హరీష్ రావు గారు.. వ్యవసాయ అధికారులను క్షేత్ర స్థాయి లో పర్యటన కు పంపాలని పంట నష్ట పై అంచనా వేసి నష్ట పోయిన రైతు ల జాబితా ను ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు.. ఆందోళన లో ఉన్న అన్నదాతలను అదుకోవాలని చెప్పారు.. రైతులు దైర్యం గా ఉండాలని అధైర్య పడొద్దని ఆందోళన చెందోద్దని ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకెళ్లి ఆర్థిక సహాయం అందిస్తా అని హరీష్ రావు గారు హామీ ఇచ్చి రైతు లకు మనో ధైర్యాన్ని నింపారు..

## పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్, రీయంబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలి - ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య కి వినతి

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 10 : పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలని ఆలేరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్లయ ఐలయ్య సీఎం దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ కన్వీనర్ పిట్టల సురేష్ ముదిరాజ్ మాట్లాడుతూ జనగామ జిల్లా సాధించుకుంది విద్యా హబ్ గా ఎదుగుతుందని కానీ ప్రస్తుతం ఉన్న డిగ్రీ కళాశాలలు మూతపడుతున్నాయని విద్యార్థులు పై చదువుల కోసం మళ్లీ ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని డిగ్రీ విద్యా వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు కార్యక్రమంలో టీ జీ వి పి జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్ నాయకులు సాయి ఈశ్వర్ అర్జున్ ఆంజనేయులు నర్సింలు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

తల్లిదండ్రుల మధ్య నలిగిపోతున్న బాల్యం

పిల్లలతో తల్లిదండ్రుల జీవనమే ఓ కుటుంబం. బిడ్డ జన్మించగానే తండ్రి వచ్చి ఆ శిశువును చేతుల్లోకి తీసుకొని, ప్రేమగా గుండెల్లో పొదువుకోవడం.. ముద్దూ మరి పెం తీర్చుకోవడం సర్వసాధారణం. ఈ నులివెచ్చటి స్పర్శతో పితృభావనలు ఉప్పొంగుతాయి. ఆప్యాయత, అనురాగపరంగానే కాదు, శాస్త్రీయంగానూ దీనివల్ల అటు తండ్రికి, ఇటు బిడ్డకు ప్రయోజనం ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మాటలకందని అలౌకిక స్పర్శభాషతో తల్లిదండ్రులు పిల్లల మధ్య బంధాలు బలపడుతాయి. పిల్లల భావోద్వేగాన్ని కట్టిపడేయడంలో తండ్రి, ప్రేమతో లాలించడంలో తల్లి వెరసి పిల్లల ఉన్నతమైన భవిష్యత్తుకు దారులు పరుచుకుంటాయి. బాధ్యతగా పెంచడంలోనూ, నడవడిక నేర్పడంలోనూ నాన్న పాత్ర ఎనలేనిది. తాను ఎంత కష్టపడినా ఫర్వాలేదు కానీ, తన పిల్లలు సంతోషంగా పెరగాలని ప్రతి తండ్రి కోరుకుంటాడు. భారతీయ సమాజంలో తల్లికి ఏ స్థానం ఉందో, తండ్రికి అంతే ప్రాధాన్యం ఉంది. పిల్లలను కనడమే కాదు, వారి తలరాతనూ తీర్చిదిద్దే శక్తి తల్లిదండ్రులకు ఉంది. పసిబిడ్డలకు ఉగ్గుపాలు పట్టించడం దగ్గర్నుంచీ వారికి నడక, నడత, మాటలు, ఆటపాటలు నేర్పించే తొలి గురువులు అమ్మానాన్నలు. బడికి వెళ్లే వయసులో ఎవరైనా తిట్టినా, కొట్టినా బుంగమూతి పెట్టుకుని ఇంటికి వచ్చాక చెప్పుకొనేది తల్లిదండ్రులకే. అలాంటి తల్లిదండ్రుల మధ్య పొరపచ్చులు ఏర్పడటంతో పిల్లల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది.ఒకరికొకరు గౌరవం, బాధ్యతను కలిగి వుండటం కుటుంబం నేర్పిస్తుంది.కుటుంబం ద్వారా ఏర్పడిన పునాది పిల్లల భవిష్యత్తులో విజయాలపై ప్రభావితం చేస్తుంది. తల్లిదండ్రులుగా పిల్లలకు జీవితంలో ఉత్తమమైన జీవనాన్ని అందించాలని తపన పడుతుంటారు. 1980లలో ఐక్యరాజ్యసమితి కుటుంబానికి సంబంధించిన సమస్యలపై దృష్టి పెట్టడం ప్రారంభించింది. కుటుంబ సమస్యలు, అవసరాలు తీర్చడానికి సమర్థ వంతమైన మార్గాల గురించి 29 మే 1985 నాటి 1985/29 తీర్మానంలో, కౌన్సిల్ తన నలభై మొదటి సెషన్ తాత్కాలిక ఎజెండాలో 'అభివృద్ధి ప్రక్రియలో కుటుంబాలు' అనే అంశాన్ని చేర్చడానికి జనరల్ అసెంబ్లీని ఆహ్వానించింది. ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు, ప్రజాభిప్రాయం పట్ల నిర్దేశింపబడిన సమస్యలపై ప్రపంచ అవగాహనను అభివృద్ధి చేసే ప్రక్రియను ప్రారంభించాలని సెక్రటరీ జనరల్‌ను అభ్యర్థించడంతో అంతర్జాతీయ స్థాయిలో కుటుంబ వ్యవస్థకు గుర్తింపు లభించింది. దీంతో ప్రతి ఏటా మే 15న 'అంతర్జాతీయ కుటుంబాల దినోత్సవం' జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా మెరుగైన జీవన ప్రమాణాలు, సామాజిక పురోగతిని ఆశిస్తున్నప్పటికీ తల్లిదండ్రుల మధ్య ఏర్పడుతున్న భేదాభిప్రాయాలు కుటుంబ విచ్ఛిన్నతికి కారణమవుతున్నాయి. దీంతో బాల్యం చిగురుటాకులా వణికిపోతోంది.అమ్మానాన్నలు రోజూ దెబ్బలాడుకుంటూనే ఉంటారు. నాన్నకున్న దురలవాట్లు అందుకు కారణం. దీంతో పిల్లలు చదువు మీద దృష్టి నిలపలేకపోతున్నారు. ఒక్కోసారి ఆత్మహత్యా ప్రయత్నాలకు వెనుకాడటం లేదు. తల్లిదండ్రులు పోట్లాడుకునే సమయంలో తమ కదలికలను కన్నబిడ్డలు సునిశితంగా గమనిస్తున్నారని మరచిపోతున్నారు. కుటుంబంలో మనస్పర్థలు సాధారణమైనప్పటికీ, బడికి వెళ్లొచ్చిన పిల్లలకు చికాకు తెప్పించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అక్కడ ఎవరు గెలిచినా ఇద్దరి మధ్య చిన్నారులు నలిగిపోతున్నారు. సంసార జీవితంలో సర్దుకుపోలేక కొంతమంది దంపతులు విడిపోయేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ తరహా కేసులు ఏటా 20 శాతం మేరకు జరుగుతున్నాయి. ఆర్థిక స్వేచ్ఛతో తాము ఒంటరిగా జీవించగలమనే ధైర్యంతో విడాకులు పొందేందుకు సంసిద్ధులవుతున్నారు. వారి దాంపత్యానికి గుర్తుగా భూమ్మీదకు వచ్చిన కన్నబిడ్డలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారనే సున్నితమైన అంశాన్ని మరచిపోతున్నారు. తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరి పెంపకంలో ఉండే పిల్లలైనా అభద్రతా భావంతో పెరుగుతున్నారు. ప్రేమ, ఆప్యాయతలకు దూరమైన వారు ఇతర ఆకర్షణలు, ప్రలోభాలకు గురవుతున్నారు. తల్లిదండ్రుల ఆదరణకు నోచుకోలేని చాలామంది పిల్లలు వీధులు, పాఠశాల గదుల్లో గొడవలు, రహదారులపై కొట్లాటలు, విందు, వినోదాల పేరిట తప్పటడుగులు, మాదకద్రవ్యాల వినియోగం నుంచి వీధి పోరాటాల వరకూ నిత్యం ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటున్నారు.'అమ్మా%ెూ% నువ్వెక్కడున్నా త్వరగా రా. నువ్వు వెళ్లినప్పటి నుంచి నాన్న ఇటువైపు రాలేదు. మమ్మల్ని పట్టించుకోవడం లేదు' అంటూ చిన్నారుల ఆర్తనాదాలు తరచుగా ఎక్కడినుండో వినిపిస్తూనే ఉన్నాయి. తల్లి ఇల్లు వదిలివెళ్లిన రోజు నుంచి తండ్రి ఇంటికి రాకపోవడంతో బిక్కుబిక్కుమంటున్న పిల్లలు సభ్యసమాజంలో ఎంతోమంది కనిపిస్తున్నారు. 'అన్నం అడిగితే అమ్మ కొడుతోంది. వేళకు అన్నం పెట్టదు. ఒక్కోసారి నేను తింటుంటే పళ్లెం లాక్కొని విసిరేస్తుంది' అంటూ పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్న పిల్లలు కూడా ఉంటున్నారు. పిల్లలపై మమకారం చూపించకపోవడానికి నాన్న చెడు అలవాట్లు తల్లి మనస్సు మారడానికి కారణమవుతోంది. మద్యానికి బానిసైన తండ్రులు కన్న కూతుర్ని అమ్మేస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అనారోగ్యం, దుర్భర దారిద్ర్యంతో తల్లి మరణించడంతో అమ్మలేని పిల్లల జీవితాలు తెగిన గాలిపటాలవుతున్నాయి. ఇక పెంపుడు తల్లిదండ్రులు పెడుతున్న హింసలు చెప్పనలవికానివి. ఏకంగా కన్నతండ్రి లైంగిక వేధింపులకు గురిచేశాడని ప్రముఖ నటి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ తన బాల్యాన్ని గుర్తు చేసుకోగా, తండ్రి లైంగిక వేధింపులు భరించలేక, మంచం కింద దాక్కొన్న సందర్భాలున్నాయని ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మాలివాల్ కూడా తన చేదు అనుభవాన్ని వివరించడం వెనుక ఉత్తమ మహిళలుగా ఎదిగిన వారు ఎంతటి మానసిక క్షోభకు గురయ్యారో అర్థమవుతోంది. ఆలోచించే శక్తి, తెలివితేటలు ఉన్న మనుషులు తమ కడుపున పుట్టిన బిడ్డల్ని చంపి ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు ఇటీవల పెరిగాయి.

# ఘనంగా వీడ్కోలు వేడుకలు



తొలిఅడుగు, జమ్మికుంట, ఏప్రిల్ 10 : జమ్మికుంట గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో వీడ్కోలు సమావేశ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చేసినటువంటి నృత్యాలు అందర్నీ అలరించాయి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ శ్రీముష్క వీర రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఒక ప్రత్యేకమైన ప్రణాళికతో చదివితే మాత్రమే భవిష్యత్తులో మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రతి ఒక్కరికి స్పష్టమైనటువంటి ప్రణాళిక ఉండాలి అని సూచించడం జరిగినది అదేవిధంగా ప్రిన్సిపల్ సర్దన కుమారస్వామి గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు మన కళాశాలలో చక్కటి నాణ్యమైనటువంటి విద్యను కేవలం ఉచిత ఫీజు రియంబర్స్మెంట్తో అందిస్తున్నామని మన కళాశాలలో చదివిన వందలాది మంది విద్యార్థులు వివిధ ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందడం జరిగిందని కాబట్టి జామ్మికుంట పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు నాణ్యమైన డిగ్రీ విద్య కోసం మన కళాశాలను ఎంచుకోవాలని సూచించడం జరిగినది ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ర రాగశ్రీ అంజిబాబు రమేష్ భాస్కర్ మధుకర్ సాగర్ రాజేందర్ కిషన్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పై మళ్లి సమరానికి సై అంటున్న దళిత బంధు సాధన సమితి

**- మళ్ళీ రోడ్డెక్కి పోరాటం చేస్తాం దళితబందు సాధన సమితిలి**

**- దళితులతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం**

**- హుజురాబాద్ నియోజకవర్గం లో రెండోవిడత దళిత బందు విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం జి ఓ విడుదల చేసి 3 నెలలు గడుస్తున్నా పట్టనట్టు వ్యవహరిస్తున్న అధికారులు**

**- తుతు మంత్రంగా నియోజకవర్గం లో అక్కడా అక్కడా గ్రోన్డింగ్ చేయడమే కానీ మంజూరు లేదు**

**- అస్సలు ఇ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు రెండో విడుత మంజూరు చేసినా**

**- అయోమయం తో వస్తుందో రాదో అని అప్పుల భారం తో దిగులుచెందుతున్న దళిత బందు లబ్ధిదారులు**




తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 10 : దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో దళితబందు రెండవ విడత నిధులకు సంబందించిన గ్రౌండింగ్ ప్రక్రియ మొదలుపెట్టలని స్థానిక జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మరియు జమ్మికుంట ఎంపీడీఓ లకు యూనిట్ వెరిఫికేషన్ వెంటనే మొదలుపెట్టాలని వినతిపత్రం అందించడం జరిగింది. జిల్లా కలెక్టర్ నుండి యూనిట్ వెరిఫికేషన్ చేయాలనీ ఆదేశాల వచ్చిన కూడా అధికారులు దళితబందు విషయంలో కొంచం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఇది ముమ్మాటికీ దళితులను మభ్యపెట్టాలని ప్రభుత్వం చేస్తున్న కుట్ర గతంలో రోడడెక్కి ఎన్నో పోరాటాలు చేసి చివరికి ప్రభుత్వమే దిగివచ్చి దళితబందు మంజూరు చేయాలనీ జనవరి 27న %ాజ% కార్పొరేషన్ %జుణ% నిండి ఆర్డర్ కాపీ రిలీజ్ చేసింది అయిన కూడా అధికారులు దీనపై ఏలాంటి ప్రక్రియ మొదలుపెట్టడం లేదు అంబేద్కర్ జయంతి లోపు దళితబందు గ్రౌండింగ్ మొదలుట్టకపోతే మళ్ళీ 5000 కుటుంబాలతో రోడడెక్కి పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాం స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వచ్చేలోపే దళితబందు మంజూరు పూర్తిస్థాయిలో అయిపోయే విదంగా ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం సభ్యులు డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి నియోజకవర్గ ఇంచార్జ్ కోలుగూరి సురేష్ కోలుగూరి నరేష్ అకినపల్లి ఆకాష్ సరిగోమ్ముల విజయ్ అకినపల్లి శిరీష ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు హుజురాబాద్ క్యాంప్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంచనున్న శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 10 : హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మండలానికి కల్యాణలక్ష్మి షాదిముబారక్ పథకం క్రింద 233 లబ్ధిదారులకు వచ్చిన చెక్కులను స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు నేరుగా అందించనున్నారు అని జమ్మికుంట మండల తహసీల్దార్ రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు కావున లబ్ధిదారులు సకాలంలో క్యాంపు కార్యాలయానికి చేరుకోవాలని మరియు చెక్కుల పంపిణి కార్యక్రమము అనంతరం భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు



## ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాల లే ముద్దు



తొలిఅడుగు, ఏప్రిల్ 10 : మండల పరిధి రామునిపట్ల ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ఇంటింటా విద్యార్థుల అడ్మిషన్ కోసం ఉపాధ్యాయుల బృందం. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజు రెడ్డి మాట్లాడుతూ ఇట్టి వలన ప్రవేశ పెడు తున్నటు వంటి ఉచిత విద్యను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలి .ప్రైవేటు పాఠశాల దిట్టుగా గవర్నమెంట్ పాఠశాలలే ముద్దు. గ్రామంలోని విద్యార్థులందరూ గవర్నమెంట్ పాఠశాలనే సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల ధర్నా



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 10 : కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలి లేనియెడల గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ ఫామ్ హౌస్ ను, ఎమ్మెల్యే క్యాంప్కా ర్యాలయాన్ని ముట్టడిస్తాం.. కాంగ్రెస్ బిఆర్ఎస్ కుమ్మకు రాజకీయాలతో ప్రజలను ఆందోళనలకు గురి చేస్తున్నారు.. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్.. గజ్వేల్ డివిజన్లో 832 కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పెండింగ్లో ఉన్నందున వెంటనే వాటిని అర్హులకు పంపిణీ చేయాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ గజ్వేల్ ఆర్డిఓ కార్యాలయం ఎదుట బిజెపి నాయకులు ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది..

## శ్రీ ఉమామహేశ్వర స్వామి సేవలో డీసీపీ పుణ్య దంపతులు.



తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 10 : జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ లో జనగామ డిసిపి రాజమహేంద్రనాయక్ సతీసమేతంగా పాల్గొని, పంచామృతాలతో స్వామివారి లింగ అభిషేకం చేయడం జరిగింది. అనంతరం పూలు, పండ్లు నైవేద్యంగా సమర్పించడం జరిగింది. అయ్యగారు గంగు సాంబమూర్తి డీసీపీ రాజమహేంద్ర నాయక్ పుణ్య దంపతులకి ఆశీర్వచనం చేయగా, భక్తులు ప్రకాష్, ప్రభాకర్, రమా, రాణి,ప్రవీణ్, త్రయంబకేష్, చెల్లోజు నవీన్, శ్రీకాంత్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కనిపించే బెల్ట్ షాపులను వదిలేసి కనిపించని గుడుంబా స్థావరాల కోసం ఎక్సైజ్ అధికారి వేట





తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 10: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో మణుగూరు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ గుడుంబా స్థావరాల కోసం విచారణ. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి అనేక గ్రామాల్లో వేలకొద్దీ బెల్ట్ షాపులు ఉన్నాయి.వీటి నియంత్రణ కోసం అనేకసార్లు రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసిన ఎప్పుడు వాటి వైపు చూడని ఈ అధికారి ఎటువంటి సమాచారం లేకపోయినా పగిడేరు గ్రామంలో గుడుంబా అమ్ముతున్నారని కేసులు పెట్టి జైలుకు పంపిస్తామనడం ప్రశ్నార్థకం.గుడుంబా పై నిజాయితీగా విధులు నిర్వర్తించే ఈ అధికారికి బెల్ట్ షాపులపై అంత మమకారం ఎందుకు? ప్రతి వీధిలో పదులకొద్దీ బెల్ట్ షాపులు ఉంటే ఈ అధికారికి ఎందుకు కనిపించడం లేదు? అసలు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? ప్రతి గ్రామంలో మధ్యతరగతి కుటుంబాలు బెల్ట్ షాపుల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. జేబులో డబ్బులు లేకపోయినా మద్యం దొరుకుతుంది.మనవాడే కదా తర్వాత ఇస్తాడులే అని మద్యం ఇస్తున్నారు.వారం మొత్తం కష్టపడితే సగం డబ్బులు బెల్ట్ షాప్ కి పోతున్నాయి.ఇది గమనించిన ఆదివాసి నాయకులు సామాజిక కార్యకర్తలు ఇతర వ్యక్తులు పలుమార్లు ఫిర్యాదులు చేసిన,బెల్ట్ షాపులకు ఎందుకు సహకరిస్తున్నారో అర్థం కావడం లేదు?ఎటువంటి పర్మిషన్ లేకుండా పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు పుట్టుకొస్తున్న మణుగూరు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నారు.కళ్ళ ముందు ఇన్ని బెల్ట్ షాపులు కనిపిస్తున్నా కనిపించని గుడుంబా స్థావరం కోసం పగిడేరు గ్రామానికి మణుగూరు ఎక్సైజ్ అధికారి రావడం విడ్డూరంగా ఉందని గ్రామ ప్రజలు అంటున్నారు.మీరు నిజంగా నిజాయితీ గల అధికారి అయితే మణుగూరు మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్నటువంటి నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు అన్నిటిని తొలగించి,బెల్ట్ షాప్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనియెడల బెల్టు షాపుల నిర్మూలనకు మేమే ఉద్యమం చేస్తామని గ్రామాల్లోని ప్రజలు అంటున్నారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని కలిసిన మణుగూరు సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్





తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 10: భద్రాచల కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్టర్లు నూతనంగా సింగరేణి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్న సందర్భంగా పినపాక నియోజకవర్గం.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి మణుగూరు ఏరియా సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ల సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందించి మీ సమస్యలను పరిష్కరించి మీకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మయన్ రామచంద్రన్, పి.యలమందరావు, వైస్ ప్రెసిడెంట్ మయన్ మురుగన్, గౌరవ అధ్యక్షుడు టీవీ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి యు.వి.రాంబాబు, పి.కృష్ణ, కోశాధికారి ఎమ్.సాయిబాబా, ముఖ్య సలహాదారులు ఆర్.వి రావు, కేబీవి రాజు, పి.వెంకట్రావు, టి.కొమరయ్య కాంట్రాక్టర్లు రామారావు, హరి శంకర్,రమేష్,రఘురామ్,మంగీలాల్,దినేష్, అనిల్,నరసింహారావు,ముసలి శ్రీను,సురేష్,రవి,రాము,శ్రీనివాస్,రాజు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## జనగామ, ఏప్రిల్ 10 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక

- బాణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని సిపిఎం రిలే నిరాహార దీక్షలు 76 వ రోజు
- స్పందించి అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి
- కర్రె కవిత ఐద్వా మహిళా సంఘం పట్టణ నాయకురాలు



తొలిఅడుగు, జనగాం, ఏప్రిల్ 10 : జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహ దీక్షలు బుధవారం 76 వ రోజు ఐద్వా మహిళా సంఘం పట్టణ నాయకురాలు కర్రె కవిత దండ వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఈ సమస్యను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా గారు స్పందించి అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజల కష్టాలను తీర్చాలని అన్నారు. ప్రభుత్వం మరియు అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు ఇప్పటికైనా ఎంపీ మరియు అధికారులు స్పందించి అండర్ పాస్ బ్రిడ్జి తక్షణమే ఇవ్వాలి ఇక్కడున్న మహిళలందరినీ ప్రజలను చైతన్యం చేసి జిల్లా వ్యాప్తంగా పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు ఇక్కడ మొత్తం మహిళలు ఉదయం లేచి మున్సిపల్ లో హోటల్లో పని చేసుకుని రాత్రి పూట ఇంటికి కాలునడకన వస్తుంటారు కాబట్టి వారి న్యాయమైన కోరికను అండర్పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇక్కడ ఉండే ప్రజలు దళితులు మైనార్టీలు మహిళలు రోజువారిగా పని చేసుకుంటూ జీవనం కొనసాగే వారు కాబట్టి వారు పనికి వెళ్తూ వస్తూ ఉన్న సమయంలో అనేకమైన ప్రమాదాలకు గురికాకుండా ఉండడం కోసం అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని వారు అన్నారు లేకపోతే వీరు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ప్రజానాట్యమండలి కళాకారుల సంగం నుండి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ వెంటనే ప్రభుత్వ కలెక్టర్ స్పందించి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం కొరకు సాంక్షన్ చేయించాలని వారు అన్నారు. ప్రజల పక్షన నిలబడి అండర్ పాస్ బ్రిడ్జిని సాంక్షన్ చేయించాలని అన్నారు. ప్రజా సమస్యలు అండర్పాస్ బ్రిడ్జి నీ నిర్మించాలని వారు అన్నారు . అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే కాలనీ ప్రజలకు గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉంది. ఇట్టి విషయం ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ పార్టీల దృష్టికి తీసుకుపోవడం జరిగింది ఈక్కడ అండర్ పాస్ గురించి నిర్మాణం కోసం అన్ని పార్టీలను కలుపుకొని ఇక్కడ పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తాం ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రజల యొక్క విజ్ఞప్తి గుర్తించుకొని ప్రజల యొక్క బాధలను జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలి ఏదైనా అభివృద్ధి జరిగిందని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి తప్ప ప్రజలకు నష్టం చేసే విధంగా అభివృద్ధి కాదు అని అన్నారు ఈ రిలే నిరాహార దీక్ష తోటి ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూడిది ప్రశాంత్ దీక్షలు కూర్చున్నవారు

సిపిఎం శాఖ కార్యదర్శి సిద్ధిరాల ఉపేందర్ బూడిద సంపత్ మబ్బు రేణుక మహేశ్వరం అనిత తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ గజ్వేల్ లో యూత్ కాంగ్రెస్ ర్యాలీ

- ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం




తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 10 : పెంచిన గ్యాస్ ఉత్పత్తుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి ఆధ్వర్యంలో గురువారం గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేయగా, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలతో సామాన్యుడి బ్రతుకు మరింత దుర్భరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓవైపు ప్రజలకు మంచి చేస్తున్నట్లు బిల్డప్ ఇస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, మరి గ్యాస్ ధరలు పెంచడంలో అంతర్యమేమిటని నిలదీశారు. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటి వరకు 30 సార్లకు పైగా వాటి ధరలు పెంచగా, పేదల నడ్డి విరచడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని విమర్శించారు. ముఖ్యంగా కార్పొరేట్ వ్యవస్థ కొమ్ముకాస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పేదల జీవితాలను ఆగమ్య గోచరంగా మార్చినట్లు ఆరోపించారు. అయితే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతూనే ఉంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, సందీప్ రెడ్డి, కిష్టాగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, కార్యదర్శి రాముల గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజహర్, సాయి కుమార్, నేతలు సమీర్, రమేష్ గౌడ్, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, నేత నాగరాజు, బైరం రమేష్.చెప్పాల శేఖర్, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిషోల్లు వేసిన బీజమే కాంగ్రెస్..

- బ్రిటిషోల్లను తరిమినట్లు ప్రజలే కాంగ్రెస్ ను తరుముతరు..




తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిది ఏప్రిల్ 10 : పెగడపెల్లి: భారతీయ జనతా పెగడపల్లి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షతన మండల బిజెపి క్రియాశీల సభ్యుల సమావేశం జరిగింది.ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నం అంజయ్య,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రియాశీల సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ పెద్దపెల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి ప్రజల ఆదరణ పెరిగిందని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుజరాత్ లో జరిగిన సమావేశంలో మాట్లాడిన వ్యాఖ్యలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని కానీ ముఖ్యమంత్రి సొంత జిల్లాలో కాంగ్రెస్ ను తరిమికొట్టి ఒక ఎమ్మెల్సీని ఒక ఎంపీ ని గెలిపించిన విషయం రేవంత్ రెడ్డి మర్చిపోయి పగటి కలలు కంటున్నారని అన్నారు. కాంగ్రెస్ అంటేనే బ్రిటిష్ వాళ్ళు నాటిన బీజం అని కాంగ్రెస్ మొట్టమొదటి అధ్యక్షుడు ఎవరో అనేది రేవంత్ రెడ్డికి తెలియక పోవడం దారుణం అన్నారు. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బిజెపిని గద్దె దించడానికి రెండో స్వాతంత్ర పోరాటం చేస్తామని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. ప్రధాని మోదీ భారత సంపదను తన మిత్రులకు దారా పోస్తున్నారని ఏదో ఒక రోజు దేశాన్ని అమ్మేస్తారని చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని అంబానీలు ఆదానీలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి కాంగ్రెస్ పార్టీయే కారణం అన్నారు. 2014 కంటే ముందు అంబానీలు ఆదానీలు ఈ దేశంలో లేరా అని ప్రశ్నించారు. స్వాతంత్రం అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దేశాన్ని మూడు ముక్కలు చేసిందని మళ్లీ అధికారంలోకి వస్తే మరిన్ని ముక్కలు చేస్తుందని అందుకే కాంగ్రెస్ పార్టీని దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈనెల 14న జరగనున్న అంబేద్కర్ జయంతిని వాడవాడల నిర్వహించి భారత రాజ్యాంగానికి కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని వాడవాడల వినిపించాలని బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.జై సంవిధాన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతుందని కాంగ్రెస్ పార్టీ అంబెడ్కర్ కు చేసిన అన్యాయం గురించి వాడవాడలా ప్రచారం చేసి రాజ్యాంగాన్ని రక్షించడం కోసం కంకణ బద్ధులై కదరాలని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు గంగుల కొమురెల్లి, షేర్ అంజన్న, వరద రాము,కడారి జనార్ధన్,జక్కుల హరీష్,నెల్లి చందు,తడగొండ శ్రీనివాస్, తోడేటి గట్టయ్య, పెద్ది బీరయ్య కోట మల్లేశం తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణకు భూకంప హెచ్చరిక: నిపుణుల హెచ్చరికలపై భయాందోళన

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 10 : తెలంగాణ రాష్ట్రానికి భూకంప హెచ్చరిక భయాందోళనకు గురి చేస్తోంది. రామగుండం పరిసర ప్రాంతాల్లో భారీ భూకంపం సంభవించే అవకాశం ఉందని ఎర్త్క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ (%జు=ూ%) అనే సంస్థ తాజా హెచ్చరికను జారీ చేసింది. వారి ప్రకారం, భూకంప తీవ్రత %ఎఎవతీఝఝఎ, ,ఔఝతీఝఅస్త్రుఝశ్రీ,-ూఝతీఝజష్ఱ% వరకూ ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొంది. ఈ ప్రకటన ప్రజల్లో ఆందోళనకు దారి తీసింది.

%జు=ూ% సంస్థ తెలిపిన వివరాల ప్రకారం, వారి పరిశోధనలు రామగుండం సమీపంలో భూకంపానికి అనుకూలమైన భౌగోళిక లక్షణాలను వెల్లడించాయి. భూమిలో జరుగుతున్న మార్పులు, మైక్రో టెక్టానిక్ చలనలు, భూమి పలకల కదలికల ఆధారంగా ఈ అంచనాను చేశారు.

అధికారిక ధృవీకరణ లేదు: అయితే %జు=ూ% సంస్థ చేసిన హెచ్చరికకు సంబంధించి ఇప్పటివరకు కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వ శాస్త్రీయ విభాగాల నుంచి ఎలాంటి ధృవీకరణ లేదు. ఇండియన్ మెటీరోలాజికల్ డిపార్ట్మెంట్ (%×వీణ%), నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (%చీజూ%) వంటి సంస్థలు ఈ భూకంప సూచనలపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.భూకంపాలను ముందస్తుగా అంచనా వేయడం శాస్త్రీయంగా సాధ్యమేనా? నిపుణుల ప్రకారం భూకంపాలను ఖచ్చితంగా ముందస్తుగా అంచనా వేయడం శాస్త్రీయంగా ఇప్పటికీ సాధ్యం కాదు. కేవలం కొన్ని సూచనల ఆధారంగా అంచనాలు వేశాక అవి తప్పు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీనివల్ల ప్రజలు గందరగోళానికి గురయ్యే అవకాశం ఉంది.తెలుగు రాష్ట్రాల్లో భూకంప చరిత్ర: తెలుగు రాష్ట్రాల్లో గతంలో కొన్ని స్వల్ప భూకంపాలు నమోదయ్యాయి. ముఖ్యంగా:1969: ఆంధ్రప్రదేశ్ లోని ఒంగోలు ప్రాంతంలో 5.1 తీవ్రతతో భూకంపం సంభవించింది.1998: తెలంగాణలో ఆదిలాబాద్ జిల్లా 4.5 తీవ్రతతో ప్రకంపనలు నమోదయ్యాయి.హైదరాబాద్: 1984, 1999, 2013లో చిన్న స్థాయి భూకంపాలు సంభవించాయి.శ్రీశైలం డ్యాం పరిసరాలు: కొన్నిసార్లు స్వల్ప ప్రకంపనలు గుర్తించారు.ఈ భూకంపాలు ప్రజలను తాత్కాలికంగా భయభ్రాంతులకు గురి చేసినా, పెద్దగా ఆస్తి నష్టం మాత్రం సంభవించలేదు.

సాధ్యమైన జాగ్రత్తలు: అధికారులు చెబుతున్న దానిప్రకారం, భూకంపాల ముందస్తు హెచ్చరికలపై పానిక్ చెందకుండా, అప్రమత్తంగా ఉండటం అవసరం. ప్రజలు భద్రతా చర్యలు తెలుసుకుని, భవన నిర్మాణాల్లో భూకంప నిరోధక విధానాలు పాటించటం వంటివి చేసుకుంటే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు.%జు=ూ% సంస్థ చేసిన హెచ్చరిక ప్రజల్లో భయం కలిగించినా, అధికారిక సంస్థలు ఇప్పటివరకు దీన్ని ధృవీకరించలేదు. భూకంపం వంటి ప్రకృతి వైపరీత్యాలను ఖచ్చితంగా అంచనా వేయడం సాధ్యంకాకపోయినా, అప్రమత్తంగా ఉండటం, భద్రతా చర్యలు చేపట్టటం తప్పని పాటించాల్సినవి. ఏదైనా అనిశ్చిత పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రజలు జాగ్రత్తగా ఉండడం ఉత్తమ మార్గమని నిపుణులు సూచిస్తున్నారు.



# చరిత్ర సృష్టించిన సాయి సుదర్శన్



తొలిఅడుగు, ఐపిఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ బ్యాట్స్‌మన్ సాయి సుదర్శన్ చరిత్ర సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సుదర్శన్ 53 బంతుల్లో 82 పరుగులతో రాణించాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు కేవలం ఐదు మ్యాచ్‌ల్లోనే తన మూడో అర్ధ సెంచరీని నమోదు చేశాడు. ఈ క్రమంలోనే ఏ ఇండియన్ క్రికెటర్ సాధించని రికార్డును ఇప్పుడు సుదర్శన్ తన పేరుపై లిఖించుకున్నాడు. బుధవారం రాత్రి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో సుదర్శన్ అర్ధ శతకం సాధించగా.. ఇది అతనికి వరుసగా ఐదవ యాభైం స్కోరు. ఈ సీజన్‌లో ఇది వరుసగా మూడవ యాభైం స్కోరు. గత సీజన్‌లో రెండుసార్లు యాభైం స్కోరు చేశాడు. ఐపిఎల్ లో ఒకే స్టేడియంలో వరుసగా ఐదుసార్లు యాభైకి పైగా పరుగులు సాధించిన తొలి ఇండియన్ క్రికెటర్ గా రికార్డు నెలకొల్పాడు. మొత్తం మీద రెండో క్రికెటర్ గా సుదర్శన్ అరుదైన ఘనత సాధించాడు. అహ్మదాబాద్‌లోని ఈ వేదికపై అతను 84 (ఆర్‌సిబిపై), 103 (సిఎస్‌కెపై), 74 (పిబికెఎస్‌పై), 63 (ఎంఐపై), 82 (ఆర్ఆర్‌పై) స్కోర్లు చేశాడు. కాగా, సుదర్శన కు ముందు, బెంగళూరులో ఎబి డివిలియర్స్ మాత్రమే ఈ భారీ ఘనతను సాధించాడు. 2018 నుండి 2019 వరకు బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియంలో డివిలియర్స్ వరుసగా ఐదుసార్లు యాభైకి పైగా స్కోర్లు చేశాడు. కాగా, మ్యాచ్ విషయానికి వస్తే.. రాజస్థాన్ జట్టుతో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 217 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ 19.2 ఓవర్లలో 159 పరుగులకే కుప్పకూలింది. దీంతో గుజరాత్ 58 పరుగుల తేడాతో గెలుపొందింది.

# రాజస్థాన్ రాయల్స్ పై గుజరాత్ టైటాన్స్ ఘన విజయం

తొలిఅడుగు,ఐపిఎల్‌లో భాగంగా బుధవారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 58 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో గుజరాత్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. గుజరాత్‌కు ఇది నాలుగో విజయం కావడం విశేషం. 218 పరుగుల క్లిష్టమైన లక్షంతో బ్యా టింగ్‌కు దిగిన రాజస్థాన్ 19.2 ఓవర్లలో 159 పరుగులకే కుప్పకూలిం ది. హెట్‌మెయిర్ (52), కెప్టెన్ శాంసన్ (41) మాత్రమే రాణించారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ అద్భుత బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (2) తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరాడు. అయితే వన్‌డౌన్‌లో వచ్చి న జోస్ బట్లర్‌తో కలిసి సుదర్శన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. బట్లర్ ఐదు ఫోర్లతో 36 పరుగులు చేశాడు. ఇక షారుక్ ఖాన్ కూడా ధాటిగా ఆడాడు. ప్రత్యర్థి బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న షారుక్ 20 బం తుల్లోనే 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 36 పరుగులు చేశాడు. చివరల్లో రాహుల్ తెవాటియా 12 బంతుల్లో 24 (నాటౌట్), రషీద్ ఖాన్ 4 బంతుల్లో 12 పరుగులు చేయడంతో గుజరాత్ భారీ స్కోరును నమోదు చేసింది.



# రియాన్ వికెట్.. అంపైర్‌తో వాగ్వాదం



తొలిఅడుగు, ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మరో ఆసక్తికర మ్యాచ్ బుధవారం జరిగింది . రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 218 పరుగులు చేయగా.. రాజస్థాన్ 159 పరుగులకే ఆలౌట్ అయింది. అయితే ఈ మ్యాచ్‌లో చిన్న వివాదం చోటు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో రియాన్ పరాగ్ ఔటైన విధానంపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. జట్టుకు మంచి స్కోర్ అందించే క్రమంలో రియాన్ కుల్వత్ ఖేజ్రోలియా బౌలింగ్‌లో ఓ బంతి అతని బ్యాట్‌కి తగిలి కీపర్ చేతిలోకి వెళ్లిందని.. అంపైర్ దాన్ని ఔట్‌గా ప్రకటించాడు. అయితే బంతి నేలకి తగిలిందని రియాన్ క్షణం ఆలోచించకుండా రివ్యూ తీసుకున్నాడు. కానీ థర్డ్ అంపైర్‌కూడా దాన్ని ఔట్‌గా ప్రకటించడంతో.. పరాగ్ ఫీల్డ్‌లో ఉన్న అంపైర్‌తో వాదనకు దిగాడు. అంపైర్ వాదన వినకుండా మైదానం వదిలి వెళ్లిపోవాలని సూచించాడు. దీంతో కోపంగానే మైదానం వీడాడు రియాన్. ప్రస్తుతం ఈ విషయంపై సోషల్‌మీడియాలో చర్చ జరుగుతోంది. కొందరు అంపైర్ నిర్ణయాన్ని సమర్థించగా.. మరికొందరు మాత్రం రియాన్‌కు మద్దతు ఇస్తున్నారు.

# ఆ ఒక్కటి మార్చుకుంటే ఆర్సీబీకి అడ్డుండదు!




తొలిఅడుగు, ఐపీఎల్ 2025లో ఆర్సీబీ మంచి ప్రదర్శన కనబరుస్తోంది. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ.. 4 మ్యాచ్‌ల్లో మూడు విజయాలు సాధించింది. ఇక తమ ఐదో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడేందుకు సిద్ధమవుతోంది. ఈ సీజన్‌లో ఓటమి ఇప్పటి వరకు ఓటమి ఎరుగని జట్టుగా ఉన్న డీసీకి ఆర్సీబీ తొలి ఓటమిని రుచి చూపిస్తుందా? లేదా? అన్నది క్రికెట్ అభిమానుల్లో ఆసక్తిని రేపుతోంది. అలాగే ఆర్సీబీ ఇప్పటి వరకు గెలిచిన మూడు మ్యాచ్‌లు కూడా బెంగళూరు బయట గెలిచింది. కేకేఆర్‌ను కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో, సీఎస్‌కేను చెన్నైలోని చెపాక్‌లో, ముంబై ఇండియన్స్‌ను వాంఖడేలో ఓడించింది. ప్రత్యర్థి జట్టు వాళ్ల సొంత మైదానంలో ఓడించడం చిన్న విషయం కాదు. కానీ, ఆర్సీబీ మూడు పెద్ద టీమ్స్‌ను, గత 17 సీజన్స్‌లో ఏకంగా 13 కప్పులు గెలిచిన ఈ మూడు టీమ్స్‌ను వారి హోం గ్రౌండ్‌లో మట్టి కరిపించింది. కానీ, గుజరాత్ టైటాన్స్‌తో తమ సొంత స్టేడియం.. చిన్నస్వామిలో ఆర్సీబీ ఓటమి పాలైంది. మరి ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లు.. గురువారం ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిన్న స్వామి స్టేడియంలో ఓడించి.. డీసీకి తొలి ఓటమి, సొంత గడ్డపై గెలుపును ఆర్సీబీ సాధిస్తుందో లేదో చూడాలని క్రికెట్ అభిమానులంతా చాలా ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. మరి చాలా కాలంగా ఆర్సీబీకి వాళ్ల హోం గ్రౌండ్‌లో అంత మంచి రికార్డ్ లేదు. ఈ సారైనా దాన్ని మార్చుకుంటుందో లేదో చూడాలి. ఓ వేళ ఢిల్లీపై ఆర్సీబీ గెలవాలంటే మాత్రం.. చిన్నస్వామి స్టేడియంలో వాళ్ల బౌలింగ్ మరింత స్ట్రాంగ్ అవ్వాలి. గతంలో ఏ సీజన్‌లో లేని విధంగా ఆర్సీబీ బౌలింగ్ ఎటాక్ స్ట్రెంతెన్ అయినప్పటికీ.. చిన్నస్వామి స్టేడియంలో వాళ్ల బౌలింగ్ అంత ఇంప్యాక్ట్‌ఫుల్‌గా లేదు. ఈ సీజన్‌లో అక్కడ ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడినప్పటికీ.. హోం గ్రౌండ్‌లో ప్రత్యర్థి టీమ్స్‌కు అవకాశం ఇవ్వకపోవడమే మంచిది. ముందుగా ఇంట గెలిచి రచ్చ గెలవమంటారు.. కానీ, ఆర్సీబీ రచ్చ గెలుస్తుంది, కానీ, ఇంట ఓడిపోతుంది. ఆ పరంపరను బ్రేక్ చేయాలంటే.. క్రమశిక్షణతో బౌలింగ్ చేయాలి. ఎందుకంటే.. చిన్నస్వామి స్టేడియం పేరుకు తగ్గట్లే.. చిన్నగా ఉంటుంది. బౌండరీలు చాలా ఈజీగా కొట్టొచ్చు.. ఇలాంటి స్టేడియంలో బౌలర్లు ఎఫెక్టివ్‌గా లేకుంటే.. ప్రత్యర్థి బ్యాటర్లు ఈజీగా కొట్టేస్తారు. గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ అదే జరిగింది. సో.. డీసీని ఓడించాలన్నా.. సొంత గడ్డపై గెలవాలన్నా.. ఆర్సీబీ బౌలర్ల చేతుల్లోనే ఉంది.

# రెండోరౌండ్‌కు సింధు, ప్రణయ్

తొలిఅడుగు, ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్స్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. బుధవారం జరిగిన పోటీల్లో లక్ష్యసేన్‌తోపాటు కిదాంబి శ్రీకాంత్ తొలిరౌండ్‌లోనే ఓటమిపాలవ్వగా.. మహిళల సింగిల్స్‌లో పివి సింధు రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లింది. మూడుసెట్ల హోరాహోరీ పోరులో సింధు 18-21, 21-14, 21-19తో జె.డబ్ల్యు.గో(కజకిస్తాన్)పై చెమటోడ్చి నెగ్గింది. మరో పోటీలో మాల్విక బన్సోద్ 18-21, 19-21తో వై.జె.సిమ్(కొరియా) చేతిలో ఓటమిపాలైంది. ఇక పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస్ ప్రణయ్ 17-21తో తొలిగేమ్‌ను చేజార్చుకున్నా.. ఆ తర్వాత రెండు గేమ్‌లను 23-21, 23-21తో చైనాకు చెందిన లూను చిత్తుచేసి రెండోరౌండ్‌కు చేరాడు. ఇతర పోటీల్లో కిదాంబి శ్రీకాంత్ 14-21, 13-21తో గింటింగ్(ఇండోనేషియా), ప్రియాన్షు రాజ్‌వత్ 9-21, 13-21తో జడ్.జె.లీ(మలేషియా) చేతిలో వరుససెట్లలో ఓడాడు. మరో పోటీలో లక్ష్యసేన్ 19-21, 15-21తో చైనా షట్లర్ షీ చేతిలో ఓడి ఇంటిదారి పట్టాడు. ఇక పురుషుల డబుల్స్‌లో కెపి గరగ-ప్రీత్ జంట 14-21, 17-21తో చైనా షట్లర్ల చేతిలో, రథినసబపతి-అంసకరువన్ జంట 15-21, 14-21తో మలేషియా జంట చేతిలో పరాజయాన్ని చవిచూశారు.

